---

# బోధకు లెవ్వరు లేక భోగినైతిని

ప: బోధకు లెవ్వరు లేక భోగినైతిని శ్రీధరుడే మాకు దిక్కు చింతింప నికను

చ: పట్టి దిగంబరినై పాలే యాహారముచేసి తొట్టిన పంచేంద్రియములతోవ విడిచి

పుట్టితి సన్యాసినై బుద్ధెఱిగీనెఱగక అట్టె నడుమ సంసారినైతి నేనూ

చ: గచ్చుల నన్నీ మఱచి గాలే ఆవటించుకొని అచ్చపు బరమయేకాంత సమాధి

నిచ్చలు నిద్రాభ్యాస నిర్మల యోగినైతి కచ్చుపెట్టి మేలుకొని ఘనకర్మనైతి

చ: భావము పారవిడిచి బ్రహ్మండమెల్ల నిండి వేవేలు గోరికల వేడుకతోడ

జీవన్ముక్తుడనైతి శ్రీవేంకటేశ్వరు జేరి ధావతు లిన్నియు మాని తన్మయుడనైతి

www.telugulyrics.org



Contributed By: Somayajulu Sistla